క్లుప్తంగా

సహకరించిన అందరికీ ధన్యవాదాలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ : ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ఏనుమాముల కౌంటింగ్ కేంద్ర వద్ద ఆదివారం ఆమె కలెక్టర్ మాట్లాడారు. జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూంలను కేంద్ర ఎన్నికల అబ్జర్వర్, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 6 గంటలకు తెరిచినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, 8.30 గంటలకు ఈవీఎంల లెక్కింపు చేపట్టినట్లు వివరించారు. పరిశీలకుడు షణ్ముగ రాజన్ ఆధ్వర్యంలో తొలి రౌండ్ లెక్కింపు నుంచి గెలుపొందిన అభ్యర్థికి ధ్రువపత్రం అందజేసే వరకు వెన్నంటే ఉండి సమీక్షించినట్లు వివరించారు. రౌండ్ రౌండ్‌కు తగిన సలహాలు, సూచనలు ఇస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పరిశీలకులు వివరించారని, కౌంటింగ్ ముగిసిన తర్వాత రిటర్నింగ్ అధికారులతో కూడా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగించిన వీవీ ప్యాట్‌ల నుంచి ఓటు స్లిప్పులను విడదీసి పోలింగ్ కేంద్రాల వారీగా బ్లాక్ కవర్లలో ఉంచి ఈవీఎంలను జిల్లా వేర్‌హౌస్ గోడౌన్ నంబర్ 12లో భద్రపరిచేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వినియోగించిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లను కౌంటింగ్ కేంద్రాల్లో కలెక్టర్ ఆధీనంలో ఉన్న స్ట్రాంగ్ రూంలకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసులు, అధికారులు, సిబ్బంది, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులకు కలెక్టర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పెద్దిని నారాజ్ చేసిన నల్లబెల్లి

నర్సంపేట : సొంత మండలమైన నల్లబెల్లిలో బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆశించిన ఓట్లు రాలేదు. ఎమ్మెల్యేగా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఒక్క గ్రామం నుంచి కూడా ఆశించిన ఓట్లు రాకపోవడంతో ఆయన నారాజ్ చెందారు.

ఇండిపెండెంట్‌లకు...

శాసనసభ ఎన్నికల్లో సత్వతంత్ర్య అభ్యర్థిగా నల్లబెల్లి మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లికి చెందిన గోనె యువరాజు పోటీ చేశారు. ఆయనకు 2450 ఓట్లు రాగా అతితక్కువగా మరో స్వతంత్ర్య అభ్యర్థి ఉంద్రాతి వీరస్వామికి 196 ఓట్లు లభించాయి.

దుగ్గొండి మండలంలో..

దుగ్గొండి: మండలంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌పై 26 ఓట్లు మెజారిటీ దక్కింది. కాంగ్రెస్‌కు 15,278 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 15,252 ఓట్లు పోలయ్యాయి.

రాష్ట్రస్థాయి ‘స్విమ్మింగ్’కు కాట్రపల్లి విద్యార్థులు

రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ పుట్ట సమ్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 2న హనుమకొండ బాలసముద్రం స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఎంపిక పోటీల్లో వారు ప్రతిభ కనబరిచారు. ఈనెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థులు రాకేష్, జగదీష్, కె.రాంచరణ్, కె.అరవింద్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

‘ఖోఖో’లో వరంగల్ ఫస్ట్

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌లో అండర్–14 బాలబాలికలకు నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో వరంగల్ బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఆరు జిల్లాల జట్లు పోటీలో పాల్గొనగా బాలురు, బాలికల విభాగాల్లో వరంగల్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో మహబూబాబాద్, జిల్లా జట్టు రెండో స్థానంలో నిలిచింద. బాలిక విభాగంలో ములుగు జిల్లా రెండో స్థానంలో నిలిచినట్లు టోర్నీ ఆర్గనైజర్ పాడాల రామయ్య మీడియాకు వెల్లడించారు. ఈ టోర్నీని పొడాల వీరమల్లమ్మ–ఎల్లయ్య దంపతులు స్మారకార్థం నిర్వహించగా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కైలాస్ యాదవ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, హ్యాండ్ బాల్ కోచ్‌లు విష్ణు, విజయ్‌కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ధర్మసాగర్: ద్విచక్ర వాహనాన్ని డీసీఎం ఢీకొట్టగా ఒకరు మృతి చెందిన ఘటన ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజీపేట మండలం రాంపూర్ బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు రాంపూర్ నుంచి ద్విచక్ర వాహనంతో వెళ్తుండగా స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి హనుమకొండకు వెళ్తున్న డీసీఎం వ్యాన్ వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

‘నర్సంపేట’లో దొంతి హవా

- 18 వేల ఓట్ల మెజార్టీతో విజయం
- రెండో స్థానానికి బీఆర్ఎస్ పరిమితం



రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నిక పత్రాన్ని అందుకుంటున్న దొంతి మాధవరెడ్డి

నర్సంపేట: ఉద్యమాల ఖిల్లాగా గుర్తింపు పొందిన నర్సంపేట నియోజవకర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించింది. చివరి రౌండ్ వరకూ ప్రజలు దొంతి మాధవరెడ్డి వైపే నిలిచారు. మొదటి మూడు రౌండ్‌ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి స్వల్ప మెజార్టీతో ముందుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లలో ఆనందం కనిపించింది. ఆ తర్వాత ప్రారంభమైన రౌండ్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి వరుసగా లీడ్ సాధించారు. చివరకు 18,902 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగరేశారు. 21 రౌండ్లలో మొత్తం ఈవీఎంలలోని ఓట్లను అధికారులు లెక్కించారు. గడచిన డెబ్బై ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై నర్సంపేటలో అభ్యర్థులు గెలిచిన దాఖలాల్లేవన్నది జగమెరిగిన సత్యం. కాగా తాజాగా కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి హస్తం గుర్తుపై విజయం సాధించారు. నర్సంపేట ఈవీఎంలను లెక్కించడానికి అధికారులు 14 టేబుళ్లు ఏర్పాట్లు చేశారు. మొదట దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, నర్సంపేట రూరల్, నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఓట్లను లెక్కించారు. దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో పోటాపోటీగా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత మాధవరెడ్డికి లీడ్ రావడంతో కౌంటింగ్ కేంద్రం నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి నిష్క్రమించారు.

రౌండ్‌ల వారీగా ఆధిక్యత

బీఆర్ఎస్ మొదటి రౌండ్‌లో 340, రెండో రౌండ్‌లో 773, మూడో రౌండ్‌లో 974 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి వరుసగా ఆధికత సాధిస్తూ చివరకు 18,902 ఓట్ల మెజార్టీతో గెలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సొంత మండలమైన నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం మండలాల్లో ఆధిక్యత వస్తుందని ఆశించారు. కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ మండలాలు ఆధిక్యత వస్తుందని అంచనా వేసుకున్నారు. మాధవరెడ్డి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అంచనాలు తలకిందలు కావడంతో ఖంగుతిన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత సైతం సుదర్శన్‌రెడ్డి ఓటమికి కారణమైందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

1967లో గెలుపు.. మళ్లీ తాజాగా..

శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడి కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా శ్రేణులు సంబరాలు నిర్వహించారు. 1967లో కాంగ్రెస్ నుంచి కేఎస్.రెడ్డి 6,240 ఓట్ల మెజార్టీతో సీపీఎం అభ్యర్థి ఏవీ.రావుపై గెలిచారు. అనంతరం 56 ఏళ్లలో కాంగ్రెస్ గెలిచిన చరిత్ర లేదు. కాగా గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ప్రస్తుత ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ శ్రేణులు పట్టుదలతో పని చేశారు. గ్రామాల్లో ఓటర్ల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి ఓట్లు అభ్యర్థించి మాధవరెడ్డి విజయానికి బాటలు వేశారు. ప్రథమ శ్రేణి నాయకులు లేకున్నా ద్వితీయ శ్రేణితో ప్రచారం నిర్వహించి విజయఢంకా మోగించారు.

మండలాల వారీగా పోలైన ఓట్లు

మండలం	కాంగ్రెస్	బీఆర్ఎస్	ఆధిక్యత (పార్టీ)
నర్సంపేట టౌన్	13694	8714	4980(కాంగ్రెస్)
ఖానాపురం	12472	9951	2521(కాంగ్రెస్)
నల్లబెల్లి	12370	12293	73(కాంగ్రెస్)
దుగ్గొండి	15278	15252	26(కాంగ్రెస్)
చెన్నారావుపేట	15653	10891	4762(కాంగ్రెస్)
నర్సంపేట రూరల్	14575	11572	3003(కాంగ్రెస్)
నెక్కొండ	19463	16457	3006(కాంగ్రెస్)

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో మొదటి మూడు రౌండ్‌ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆధిక్యత వచ్చిన విషయం తెలిసిందే. తదనంతర రౌండ్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి ఆధిక్యత వచ్చి ఆయన విజయం సాధించారు. మాధవరెడ్డి గెలుపులో పలు మండలాలు కీలకంగా నిలిచాయి. మండలాల వారీగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పోలైన ఓట్లు ఇలా ఉన్నాయి.

పెద్దికి టోకరా ఇచ్చిన కౌన్సిలర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి నర్సంపేట పట్టణానికి చెందిన ఆ పార్టీ కౌన్సిలర్లు టోకరా ఇచ్చారన్న వ్యాఖ్యలు స్థానికంగా జోరందుకున్నాయి. పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకొచ్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టణ ఓట్లు తన గెలుపునకు బాటలు వేస్తాయని ఆశించినా అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల అవినీతి, అక్రమాలు తోడు కావడమే కాకుండా డబ్బుల పంపిణీలోనూ మోసపూరితంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. సరైన రీతిలో డబ్బులు పంచకుండా నమ్మించి మోసం చేయడంతోనే పట్టణంలో 4 వేలకుపైగా మెజార్టీ రావడం పెద్ది పరాజయానికి ప్రధాన కారణమైంది.

రేవూరికి సర్టిఫికెట్ అందజేత



ఎన్నిక పత్రం అందుకుంటున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : పరకాల ఎమ్మెల్యేగా విజయం సాధించిన రేవూరి ప్రకాశ్‌రెడ్డికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ సర్టిఫికెట్ అందజేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై 7941 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి విజయం సాధించినట్లు ప్రకటించారు. కౌంటింగ్ హాల్‌లో గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని రేవూరి ప్రకాశ్‌రెడ్డికి అందజేశారు. ఆయన వెంట నాయకులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, గన్నోజు శ్రీనివాసాచారి, దానయ్య ఉన్నారు.

వర్ధన్నపేట : పట్టణంలో బాణసంచా కాలుస్తున్న శ్రేణులు



నర్సంపేట రూరల్ : దాసరిపల్లిలో..



పర్వతగిరిలో పోలైన ఓట్లు



ఓటు వేస్తున్న మహిళలు (ఫైల్)

పర్వతగిరి: మండలంలోని 19 పాత గ్రామ పంచాయతీల్లోని 45 బూత్‌ల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పోలైన ఓట్లు చివరగా కాంగ్రెస్‌కు ఆధిక్యాన్ని అందించాయి. కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజుకు ప్రజలు 8,087 ఓట్లు లీడ్ అందించారు. గోపనపల్లి 234వ బూత్‌లో కాంగ్రెస్‌కు 419, బీఆర్ఎస్‌కు 151, 235వ నంబర్ బూత్‌లో కాంగ్రెస్‌కు 406, బీఆర్ఎస్‌కు 130, అనంతారం 236వ నంబర్ బూత్‌లో కాంగ్రెస్‌కు 294, బీఆర్ఎస్‌కు 430, శ్రీనగర్ 237వ నంబర్ బూత్‌లో కాంగ్రెస్‌కు 381, బీఆర్ఎస్‌కు 233, కొంకపాక 238వ బూత్‌లో కాంగ్రెస్‌కు 522, బీఆర్ఎస్‌కు 355, 239వ బూత్‌లో కాంగ్రెస్‌కు 496, బీఆర్ఎస్‌కు 235, ఏనుగల్లు 240వ బూత్‌లో కాంగ్రెస్‌కు 368, బీఆర్ఎస్‌కు 331, 241వ బూత్‌లో కాంగ్రెస్‌కు 402, బీఆర్ఎస్‌కు 312, 242వ బూత్‌లో కాంగ్రెస్‌కు 422, బీఆర్ఎస్‌కు 318, 243వ బూత్‌లో కాంగ్రెస్‌కు 551, బీఆర్ఎస్‌కు 344, 244వ బూత్‌లో కాంగ్రెస్‌కు 346, బీఆర్ఎస్‌కు 346, 245 బూత్‌లో కాంగ్రెస్‌కు 232, బీఆర్ఎస్‌కు 192, చింతనెక్కొండకు 246 బూత్‌లో కాంగ్రెస్‌కు 502, బీఆర్ఎస్‌కు 344, 247వ బూత్‌లో కాంగ్రెస్‌కు 490, బీఆర్ఎస్‌కు 355, 248వ బూత్‌లో కాంగ్రెస్‌కు 599, బీఆర్ఎస్‌కు 247, 249వ బూత్‌లో కాంగ్రెస్‌కు 526, బీఆర్ఎస్‌కు 359, చౌటపల్లి 250వ బూత్‌లో కాంగ్రెస్‌కు 355, బీఆర్ఎస్‌కు 229, 251వ బూత్‌లో కాంగ్రెస్‌కు 382, బీఆర్ఎస్‌కు 317, 252వ బూత్‌లో కాంగ్రెస్‌కు 438, బీఆర్ఎస్‌కు 294, వడ్లకొండ 253వ బూత్‌లో కాంగ్రెస్‌కు 450, బీఆర్ఎస్‌కు 365, 254వ బూత్‌లో కాంగ్రెస్‌కు 408, బీఆర్ఎస్‌కు 303, రోళ్లకల్ 255వ బూత్‌లో కాంగ్రెస్‌కు 512, బీఆర్ఎస్‌కు 132, 256వ బూత్‌లో కాంగ్రెస్‌కు 592, బీఆర్ఎస్‌కు 215, తురుకలసోమారం 257వ బూత్‌లో కాంగ్రెస్‌కు 370, బీఆర్ఎస్‌కు 244, జమాల్‌పురం 259వ బూత్‌లో కాంగ్రెస్‌కు 348, బీఆర్ఎస్‌కు 167, పర్వతగిరి 260వ బూత్‌లో కాంగ్రెస్‌కు 362, బీఆర్ఎస్‌కు 202, 261వ బూత్‌లో కాంగ్రెస్‌కు 384, బీఆర్ఎస్‌కు 179, 262వ బూత్‌లో కాంగ్రెస్‌కు 352, బీఆర్ఎస్‌కు 221, 263వ బూత్‌లో కాంగ్రెస్‌కు 370, బీఆర్ఎస్‌కు 138, 264వ బూత్‌లో కాంగ్రెస్‌కు 495, బీఆర్ఎస్‌కు 263, 265వ బూత్‌లో కాంగ్రెస్‌కు 236, బీఆర్ఎస్‌కు 120, దౌలత్‌నగర్ 266వ బూత్‌లో కాంగ్రెస్‌కు 606, బీఆర్ఎస్‌కు 275, 267వ బూత్‌లో కాంగ్రెస్‌కు 673, బీఆర్ఎస్‌కు 249, కల్లెడ 268 బూత్‌లో కాంగ్రెస్‌కు 392, బీఆర్ఎస్‌కు 288, 269 బూత్‌లో కాంగ్రెస్‌కు 442, బీఆర్ఎస్‌కు 209, 270 బూత్‌లో కాంగ్రెస్‌కు 416, బీఆర్ఎస్‌కు 231, రావూరు 271 బూత్‌లో కాంగ్రెస్‌కు 364, బీఆర్ఎస్‌కు 184, 272 బూత్‌లో కాంగ్రెస్‌కు 346, బీఆర్ఎస్‌కు 154, అన్నారం 273 బూత్‌లో కాంగ్రెస్‌కు 515, బీఆర్ఎస్‌కు 333, 274వ బూత్‌లో కాంగ్రెస్‌కు 346, బీఆర్ఎస్‌కు 229, పెద్ద తండా 275వ బూత్‌లో కాంగ్రెస్‌కు 436, బీఆర్ఎస్‌కు 210, 276 బూత్‌లో కాంగ్రెస్‌కు 373, బీఆర్ఎస్‌కు 160, బూర్గుమళ్ల 277వ బూత్‌లో కాంగ్రెస్‌కు 419, బీఆర్ఎస్‌కు 234, 278వ బూత్‌లో కాంగ్రెస్‌కు 428, బీఆర్ఎస్‌కు 161 ఓట్లు పోలయ్యాయి.

ఊరూరా కాంగ్రెస్ సంబురాలు

సాక్షి నెట్‌వర్క్ : నర్సంపేట, పరకాల, పాలకుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, యశస్వినిరెడ్డి జయకేతనం ఎగరేయడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గవ్యాప్తంగా సంబురాలు జరుపుకున్నారు. నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట, దుగ్గొండి, పర్వతగిరి, సంగెం, గీసుగొండ, నల్లబెల్లి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లోని అన్ని గ్రామాల్లోనూ ర్యాలీలు నిర్వహించారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. చెన్నారావుపేటలో దొంతి మాధవరెడ్డిని శ్రేణులు గజమాలతో సత్కరించారు. ఖానాపురంలో కార్యకర్తలు యాటపోతును బలిఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పట్టణానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.



పర్వతగిరిలో..



సంగెంలో..



నెక్కొండలో..



చెన్నారావుపేటలో..



నల్లబెల్లిలో..



రాయపర్తిలో..



నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కోడెపాక జితేందర్

‘వర్ధన్నపేట’లో సత్తా చాటిన నాగరాజు



ఎన్నిక పత్రం అందుకుంటున్న నాగరాజు

వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఆర్.నాగరాజు సత్తా చాటారు. మున్సిపాలిటీ పరిధిలో 8 పోలింగ్ బూత్‌లుండగా నాగరాజుకు 2579 ఓట్లు పోలవగా బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌కు 2586 ఓట్లు పోలయ్యాయి. డీసీ తండాలో 3 బూత్‌లుండగా నాగరాజుకు 1972 ఓట్లు పడగా ఆరూరి రమేష్‌కు కేవలం 507 ఓట్లు పోలయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలో నాగరాజుకు 1452 ఓట్లు అధికంగా పడ్డాయి.

గ్రామాల్లో..

మండలంలోని 18 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజుకు 10,935 ఓట్లు పడగా బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌కు 10855 ఓట్లు పడ్డాయి. ఎమ్మెల్యే నాగరాజుకు కేవలం 80 ఓట్లు అధికంగా రాగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో 1452 ఓట్లు ఎక్కువ రావడంతో మొత్తం 1532 ఓట్ల ఆధిక్యం నమోదైంది. మండలంలోని చెన్నారంలో కాంగ్రెస్ 745, బీఆర్ఎస్‌కు 622, కాషగూడెంలో కాంగ్రెస్ 99, బీఆర్ఎస్ 310, బండౌతపురంలో కాంగ్రెస్ 570, బీఆర్ఎస్ 555, అంబేద్కర్ నగర్‌లో కాంగ్రెస్ 379, బీఆర్ఎస్ 303, దమ్మన్నపేటలో కాంగ్రెస్ 1590, బీఆర్ఎస్1020, దివిటిపల్లిలో కాంగ్రెస్ 270, బీఆర్ఎస్227, రామవరంలో కాంగ్రెస్431, బీఆర్ఎస్489, కొత్తపల్లిలో కాంగ్రెస్ 431, బీఆర్ఎస్ 658, ల్యాబర్తి, బొక్కలగూడెంలో కాంగ్రెస్1238, బీఆర్ఎస్ 855, ఇల్లందలో కాంగ్రెస్ 1812, బీఆర్ఎస్ 1933, కడారిగూడెంలో కాంగ్రెస్ 259, బీఆర్ఎస్ 287, కట్ర్యాలలో కాంగ్రెస్ 652, బీఆర్ఎస్ 932, శ్రీరామోజీకుమ్మరిగూడెంలో కాంగ్రెస్ 269, బీఆర్ఎస్ 1044, రాంధన్‌తండా, చంద్రు తండాల్లో కాంగ్రెస్ 536, బీఆర్ఎస్ 374 ఓట్లు వచ్చాయి.

కాంగ్రెస్‌కు అండగా యువత

- హస్తం గెలుపులో వారే కీలకం

కరీమాబాద్: కాంగ్రెస్ గెలుపులో యువత కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువకులు దాదాపు హస్తానికి అండగా నిలిచినట్లు అవగతమవుతోంది. వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల ఓటర్లలో సగం మంది వరకు యువకులు ఉండడం విశేషం. మూడు నియోజకవర్గాల్లో మొత్తం 7,33,454 ఓటర్లుండగా వారిలో 18 ఏళ్ల నుంచి 39 ఏళ్ల ఓటర్లు 3,56,964 మంది ఉండడం గమనార్హం. నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం 2,26,617 ఓటర్లుండగా వారిలో 1,11,446 మంది యువ ఓటర్లు, వరంగల్ తూర్పులో 2,46,282 ఓటర్లుండగా వారిలో 1,17,870 మంది యువ ఓటర్లు, వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,60,55 ఓటర్లుండగా వారిలో 1,27,648 యువ ఓటర్లు ఉన్నారు. ఆ మూడు స్థానాల్లో కాంగ్రెస్‌కు చెందిన దొంతి మాధవరెడ్డి, కొండా సురేఖ, కేఆర్.నాగరాజు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.

వెంటాడిన నిరుద్యోగ సమస్య..

అధికార బీఆర్ఎస్ పార్టీని నిరుద్యోగ సమస్య వెంటాడినట్లు తెలుస్తోంది. పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రకటించడం, పేపర్ లీకులు, తర్వాత రద్దు చేయడం లాంటి సంఘటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఓటర్లు, నిరుద్యోగ యువకులు ఈ సారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది. ఏదేమైనా కాంగ్రెస్ అభ్యర్థుల విజయంలో యువత ఓట్లు కీలకంగా మారాయనే భావన వ్యక్తమవుతోంది.

కనుల పండువగా పడిపూజ



నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో 23వ మండల పూజలు కొనసాగుతున్నాయి. ఆదివారం 18వ రోజు మహా అన్నదానం కొనసాగింది. గురుస్వామి సి.వెంకటేష్‌శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు దివ్య పడిపూజ చేశారు. అనంతరం మాదారపు చంద్రశేఖర్‌గుప్తా–రాజ్యలక్ష్మి, పాలకుర్తి శ్రీనివాస్, రాజ్‌కుమార్, కల్యాణి, కోటేశ్వర్‌రావు–స్వరూప, చిత్రాల శ్రీనివాస్, రవీందర్–సరస్వతి, వేనిశెట్టి సాంబమూర్తి–పద్మ, సూత్రపు సాంబయ్య, సురేందర్, వెన్నెల, కొందూరి నందకిశోర్–ధనలక్ష్మి తదితరులు స్వాములు, భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, తోట సంపత్‌కుమార్, మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో నైరాశ్యం

- ‘రేవూరి’కి అనూహ్య విజయం



గీసుకొండలో కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు

గీసుకొండ: పరకాల అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎన్నికల ఫలితాలను చూసి నైరాశ్యానికి గురయ్యారు. ముఖ్యంగా గీసుకొండ రూరల్ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ నగరంలోని 15, 16, 17 డివిజన్లు ఆ పార్టీకి కంచుకోటగా నిలుస్తాయని భావించగా అనూహ్య రీతిలో కాంగ్రెస్‌కు సైలెంట్‌గా ఓట్లు పడటం బీఆర్ఎస్ నాయకులను షాక్‌కు గురి చేసిందని చెప్పవచ్చు. ఎన్నికల ప్రచార సమయంలో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ నాయకుల సందడి, భారీ రోడ్ షోలు నిర్వహించడం ఓవైపు కాగా మరో వైపు పెద్దగా క్యాడర్, ప్రచారం చేసే వారు లేకపోయినా, మండలంలో ఓటర్లు నిశ్శబ్ద విప్లవాన్ని తీసుకొచ్చినట్లు వ్యాఖ్యలు వినపడుతున్నాయి. రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలుపుతో తొమ్మిదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకుంది. మండలంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు ఊరూవాడా బరాన్ని అంటాయి. పోరు వన్‌సైడ్‌గా ఉంటుందని భావించినా అంచనాలు తారుమారు కావడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తట్టుకోలేకపోతున్నారు. అసలు ఇలా ఎలా అయ్యిందన్న షాక్‌లో కనపడుతున్నారు. ఇది ప్రజా విజయమని కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి తెలిపారు. నిరంకుశ పాలనకు చరమగీతం పాడారంటూ ఓటర్లకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం

ధర్మసాగర్: మండలంలోని క్యాతంపల్లి గ్రామ శివారు నవనాగ సుబ్రహ్మణ్యస్వామికి ఆదివారం అర్చకులు పంచామృతంతో విశేష అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి కావలసిన అభిషేక ద్రవ్యాలను శోభాయాత్రగా తీసుకుచ్చి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్య ఉపాసకుడు పవన్‌శర్మ మాట్లాడుతూ.. ఈ నెల 18వ తేదీన ఉదయం 6 గంటల నుంచి అష్టోత్తర కలశాభిషేకం, అశ్లేషబలి, సుబ్రహ్మణ్య మూలమంత్ర హోమం, సాయంత్రం 6.45 గంటలకు శ్రీవల్లి దేవసేన సమేత, సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామివారి ఏకాదశదీక్ష (11 రోజులు) స్వీకరించే వారికి డిసెంబర్ 07వ తేదీన మాలాధారణ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సుబ్రహ్మణ్యషష్ఠి మహోత్సవ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.